ఆకెళ్ళ

ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ
వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ
ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ
వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకట
సూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్య



ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెం
కటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్య
నారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ
ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ
వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ ఆకెళ్ళ వెంకట

# సహప్రయాణం

ఆకెళ్ళ వెంకటసూర్యనారాయణ

ఆకాశంలో నల్లటి మబ్బులు కొన్ని కత్తితో చీలుస్తున్నట్టు గుంపులు గుంపులుగా ఉన్నాయి. ఉండుండి ఓ మెరుపు మెరుస్తోంది. వర్షం పూర్తిగా తగ్గలేదు. ఆకా అరుగు చివరకొచ్చి నిలబడ్డాడు

యాజి. కనుచూపు మేరలో కావాల్సిన వ్యక్తి కనపడకపోవడంతో నిరాశగా వెనక్కి తిరిగాడు.

ఊరి చివరనున్న ఆ రంగుల మేడ—వయసుడిగిన ముత్తయిదువులా ఉంది రంగులు వెలిసిపోయాయి. ప్రహరీ కూలిపోయింది. ఆ మేడలో పాతికేళ్ళగా ఉంటున్న యాజికి అదే ఇంద్రభవనం. పాతిక రూపాయల అద్దెకు అంతకన్న 'పేలస్' లు దొరకవుగా!!

ఆందోళనగా అరుగు మీద తిరుగుతున్న యాజికి సావిట్లోంచి సన్నటి మూలుగు వినిపించింది. ఒక్క అంగలో సావిట్లోకొచ్చి, "ఏం కావాలి?" లాలనగా అడిగాడు.

యాభై ఏళ్ళ ముత్తయిదువ మంచాన్ని అంటిపెట్టుకుని ఉంది. నీరసంగా కళ్ళువిప్పి చూసింది. తిరిగి కళ్ళు మూసుకుంది. ఆరాటాన్ని అణచుకుంటూ ఆమెకేసి చూశాడు కట్టుకున్న ముతకచీర ఏ రంగో తెలియటం లేదు. పసుపు కొమ్ములా సన్నగా ఉన్న ఆ ముత్తయిదువ మెడలో నల్లపూసలు, దాన్ని అంటిపెట్టుకుని పసుపుతాడు ఉన్నాయి. నయా పైసంత కుంకుమబొట్టు మాత్రం నీరసమైన ఆ ముఖంలో గంభీరంగా కనపడుతోంది.

యాజి ఆమెకేసి చూడలేక తల తిప్పుకున్నాడు 'ముప్ఫైఏళ్ళు తనతో ఆమె భాగస్వామిగా సహప్రయాణం చేసింది. ఆమెనే విధంగానూ తను సంతోషపెట్టలేకపోయాడు. తను ఎన్నుకున్న వృత్తి—మరే గృహ విషయాలు పట్టించుకోలేని పరిస్థితిలో ఉంచింది. ఆమెకు కష్టాల్ని కట్టబెట్టింది.' తనలో తనే గొణుక్కున్నాడు యాజి. అతని దృష్టి గదిలో గోడలకు తగిలించబడిన కిరీటాలు, దుస్తుల మీదకు మళ్ళింది తను జీవితంలో అన్ని వేషాలు వేశాడు. అందరి మన్ననలు పొందేడు. కాని భర్తగా తన వేషాన్ని తను సంతృప్తిగా నిర్వహించలేకపోయాడు. ఆమెకు అసంతృప్తినే కలిగించాడు. ఆమె మాత్రం ఇన్నేళ్ళుగా గృహచారిణిగానే మెలిగింది తన్ని సహించింది

పన్నెండో ఏట తొలిసారి తను వేషం వేశాడు. అనాటికే తండ్రి వెంకయ్య పగటి వేషాల్లో సుప్రసిద్ధుడు. తండ్రి వేదాలు, మంత్రాలు సర్వం నేర్చుకున్నవాడే. అయితేనేం? మరే వృత్తి లేనట్లు పగటి వేషాలు వేయడమే వృత్తిగా

స్వీకరించాడు. తరచుగా తండ్రి అంటూండేవాడు—

"నేను మంత్రాలు చదువుతూ కులవృత్తితో పొట్టపోసుకోగలను లేదా మూడు వీధులు చెంబెత్తితే సంసారం సాగిపోవచ్చు. ఐతే వృత్తి ఇవ్వలేని సంతృప్తి వేషాలు వేయడం కలిగిస్తుంది. సమాజంలో అన్యాయాలున్నాయి, అనాచారాలున్నాయి, మూఢనమ్మకా లున్నాయి. నా వేషంతో వాటిని విమర్శిస్తాను. వాటిపట్ల ప్రజలకు విముఖత కలిగిస్తాను. సంఘ సంస్కర్తలు చేసేపని నా ధోర ణిలో నేను చేస్తాను. నా హాస్యంలో విమర్శిస్తాను. 'ఎవరి ముక్కుమీద మసి వాళ్ళకి తెలియదు. మనం చెప్పాలి' అదే మన వృత్తి" ఎన్నో సార్లు సగర్వంగా చెప్పేవాడు తండ్రి.

పన్నెండో ఏట తండ్రి వెనుక తను బయల్దేరాడు. అంతా గుంపుగా ఒక ఊరు చేరేవారు. తండ్రి ఆ ఊళ్ళోవున్న ప్రము ఖుల్ని కల్సుకొని మర్నాడుమంచి వేషాలు వేస్తామని తెలియజెప్పి వచ్చేవాడు.

మర్నాటినుంచి వేషాలు ఆరం భించేవారు. తండ్రి సోమయాజి వేషం వేస్తే, ఒక శిష్యుడు సోమ దేవమ్మ వేషం వేసేవాడు. మిగిలిన వాళ్ళు శిష్యులు. అంతా బయల్దేరి ఏ గృహస్తు దగ్గరకెళ్ళినా పరదేశి బ్రాహ్మణ కుటుంబం అనుకోవ ల్సిందేగాని, పగటి వేషాలని గ్రహించలేకపోయేవారు. అంత రమ్యంగా వేషరచన ఉండేది. రాత్రి గ్యాస్‌లైట్స్ ముందు వేషాలు వేయడం వేరు, పట్ట పగలు వేషంవేసి వేషం కానట్టు ప్రజలను భ్రమలో ముంచడం వేరు.

తండ్రి సోమయాజి వేషంవేసి సోమిదేవమ్మతో హాస్యరసప్రధా నంగా నడిపిన విసుర్లు విని, కొందరు శ్రేష్ఠి నాలుగో వివాహ ప్రయత్నం విరమించుకున్నాడు. అలాగే గొల్ల వాడి వేషం....గొల్లవారికి నీతులు చెప్పేవారు. ఏ వేషంలోనైనా ఏదో పరమార్థాన్ని సాధించేవారు.

పగటివేషాల వెంకయ్యగా ఆంధ్రదేశంలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్నాడు. తండ్రి రాజువేషం వేస్తే....పిఠా పురం రాజావారు ఆ ఠీవికి దర్జాకి విస్తుపోయారు.

"రాజకుటుంబాలకే తెలియని రాజసాన్ని మీ హావభావాల్లో చూపారు" అంటూ ఉంగరాన్ని

బహూకరించేరు పిఠాపురం రాజా వారు.

తండ్రి తర్వాత తను అంత కీర్తిని ఆర్జించగలిగేడు సోమయాజి. గొల్లవాడు, పోలీసు, పఠాన్, రాజుగా.. ఇలా వరుసగ ముప్పయి రెండువేషాలు వేసేవాడు. ఏ వేషానికి ఆవేషమే. ఆఖరికి శారదా వేషంతో వేషాలు పూర్తిఅయ్యేవి. ఆనాడు తను ఊళ్ళో ప్రముఖుల్ని కలిసేవాడు. తోచినదబ్బు ఇచ్చి సంతృప్తిగా వాళ్ళు ఊరి చివరి వరకూ సాగనంపేవారు. మరో ఊరు, మరో వేషం. ఇవ్వగలిగి మొండివేషం వేయగలిగే వాళ్ళ దగ్గర తను నవ్వించి, ఒప్పించి, తాంబూలం తీసుకునేవాడు.

గత ఆలోచనల్లో ఉన్న యాజి పెదవులు సన్నగా విచ్చుకున్నాయి. పరశురామ నాయుడుగారు గుర్తు కొచ్చేరతనికి.

తను ఆ ఊళ్ళో వేషాలువేసి వంతకాలం నోరు మెదపకుండా కూర్చువేవాడు. శారదావేషం వేసి తాంబూలానికి వెళ్ళిన రోజు.... "ఏ వేషం నన్ను భ్రమ పెట్టలేక పోయింది. నే నెందుకు తాంబూలం ఇవ్వాలి?" అన్నాడు.

"మీ చేత శభాష్ అనిపించుకున్న రోజునే, ఆ తాంబూలానికి రెట్టింపు తీసుకుంటాను" అనిచెప్పి తను వెనక్కి తిరిగేడు.

వారం తర్వాత కోర్టు అమీనాగా తను రంగప్రవేశం చేశాడు. నాయుడు తన వేషాన్ని గుర్తించ లేదు. గజగజలాడేడు. అరగంట నాయుడ్ని ముప్పతిప్పలు పెట్టి మూడువందలు లంచం తీసుకుని, వేషం తీశాడు. నాయుడు ఆశ్చర్యంలో మునిగిపోయాడు.

లంచంగా తీసుకున్న మూడు వందలు అతని చేతిలో ఉంచి వెనక్కి తిరిగితే, వెంటపడి ఆ దబ్బు తను తాంబూలంగా తీసుకుంటే కాని ఊరుకోలేదు. ఆ తర్వాత వరుసగా అన్ని వేషాలు తిరిగి వేయించుకుని ఆనందించేడు.

అర్ధనారీశ్వరుని వేషం తనెన్ని వందలసార్లు ధరించేడు! పెద్దాపురం దివాన్ ఆ వేషానికి మెచ్చి ఈ రంగుల మేడలో ఆశ్రయాన్ని కల్పించేడు.

కాలం మారిపోయింది. కళా స్వరూపాలు మారిపోయాయి. తను పగటివేషాలు వేసేపనిని నాటకాలు, చలనచిత్రాలు నిర్వహిస్తున్నాయి. ఒడ్డుకి ఉత్సాహంగా చేరిన కెరటం సముద్రంలో విరిగి కలిసిపోతుంది. మరో కెరటం....

జీవితం అంతే! జీవనంతో ముడి పడిన కళా అంతే!

కళలు రూపం మారేయి. తన సంసారం పరిస్థితి మారిపోయింది. పెద్దకొడుకుని, గంటకో ఊరు తిరిగే తను చక్కదిద్దలేకపోయాడు. దారితప్పిన కొడుకు తన దారి వెతుక్కుంటూ ఇల్లువదిలి పోయాడు. ఉన్న చిన్నోడు నోట్లో నాలుకలేని వాడయ్యేడు ఇన్నేళ్ళూ తనతో కష్టాల్ని సుఖాల్ని, బరువుని, బాధ్యతల్ని పంచుకున్న మనిషి, మంచ మెక్కింది.

తను అన్ని వేషాలూ ధరించేడు. అందరి మెప్పూ పొందేడు. ఐతేనేం? గృహస్తుగా తన వేషాన్ని సక్రమంగా నిర్వహించ లేకపోయాడు. ఈ పుణ్యమూర్తికి భర్తగా, తను ఘోరంగా విఫలమయ్యేడు

యాజి ఆలోగవలు భంగ పరుస్తూ పార్వతమ్మ మంచం మీద మెల్లగా కదిలింది అరాటంగా వంగి, "ఏం కావాలి పార్వతీ?" మెల్లగా అడిగేడు యాజి అతని మాటకి అతని మనసే మూలిగింది. 'జీవితం అంతా ఆమెకేం ఇవ్వగలిగేవు, ఇప్పుడివ్వటానికి?' అంది.

ఆమె పెదవులు కదిలేయి, బలహీనంగా, పెదవుల మధ్యనించి మాట విడిరావటంలేదు. యాజి ఎందుటాకులా వణికిపోయాడు.

యాజి నరనరాల్లోంచి ఎగదన్నుకొస్తున్నదుఃఖం మగతగా చూస్తున్న పార్వతమ్మని చూడగానే బద్దలైంది. ఏదో తరుముకొస్తున్నట్టు, భయంతో వణికిపోయాడు. భార్య చేతుల్ని తన చేతుల్లోకి తీసుకుని-

"భయంలేదు పార్వతీ! అబ్బాయి వెళ్ళేడుగా! డాక్టర్ని తెస్తాడు. వర్షంకదా! వచ్చే..." మాటలు దారంతెగిన పువ్వుల్లా రాలి పడుతున్నాయి ఆమె పెదవులు నిరాశగా విచ్చుకున్నట్లు తోచింది యాజికి.

ఈ వర్షంలో డాక్టరు రాడు. ఫీజివ్వలేని ఓ పగటివేషగాడింటికి ఈ వాతావరణంలో రాడు. ఇన్ని వేషాలు వేసిన తను అబద్ధం అందంగా చెప్పలేకపోతున్నాడు. అందుకే ఆమె నిరాసక్తిగా నవ్వింది.

యాజి తలొంచుకున్నాడు గుండెల్లో మండుతున్న అగ్ని పర్వతం బయట పడేయాలి. ఇన్నేళ్ళ సహచర్యంలో అన్నీ పంచుకుందామె. తన ఆఖరి బాధను. ఇదే ఆఖరి బాధనా! ఏమో! ఆమెకు చెప్పుకోవాలి... తలొంచుకుని ఆలో తనలోంచి తేరుకుని తనకు తనే

ఒప్పుకుంటున్నట్లు యాజి మెల్లిగా అన్నాడు.

"పార్వతీ! నాతో జీవితం పంచుకున్నావు. నేను అసమర్ధుణ్ణి. నేను కీర్తికోసం సంప్రదాయం కోసం పరుగులెత్తి, నిన్ను ముళ్ళ బాటలో వదిలేశాను. కడుపుకి ఆకలి మనసుకి వేదన మిగిల్చే...."

యాజి మాటలు పూర్తికాలేదు. వణుకుతున్న ఆమె చేతులు యాజి పెదవుల కడ్డుపడ్డాయి. టక్కున తలెత్తాడు.

లోతుకుపోయిన ఆమె కళ్ళలో నిండుగా నీళ్ళున్నాయి. గుండెలు ఎగిసిపడుతున్నాయి చేతులు వణుకుతున్నాయి. కంటితో దగ్గరగా రమ్మన్నట్టు సైగ చేసిందామె. కంటిలోపాప ఏదో అగాధల్లోకి చేరిపోతున్నట్టు ఊగిసలాడుతోంది. గాలిలో దీపంలా ఊగుతోంది.

ఆమె మీదకు వంగాడు. అతి బలహీనంగా పెదవులు కదిలాయి. పెదవుల కదలిక చెవిని చేరింది. యాజి విశ్చేష్టుడయ్యాడు.

ఎక్కడో మెరుపు మెరిసింది. యాజి మహావేదాంతిలా చావుబతుకులమధ్య ఊగిసలాడుతున్న భార్య మంచం ప్రక్కన కూర్చున్నాడు. చకచకారంగులు మారుతున్నాయి రంగులు రూపు దిద్దుకుంటున్నాయి. యాజి సగభాగం పరమేశ్వరుడవుతున్నాడు. సగభాగం గౌరిదేవిగా రూపు దిద్దుకుంటున్నాడు.

'ఇదా ఆమె కడపటి కోరిక?'

అర్ధనారీశ్వరుడుగా ఆంధ్రదేశమంతా తను తిరిగేడు. కాని ఏనాడూ తన భార్య మనసులో తన వేషం మీద ఉన్న మక్కువ గ్రహించలేకపోయాడు.

అర్ధనారీశ్వరుడు అవతరించేడు. ఆ మూల చీకటిగదిలో పార్వతమ్మ చూపు నిలిపి చూస్తోంది. లోకంలో భార్యాభర్తల స్థానాన్ని రూపు దిద్ది చెప్పిన ఆది దంపతులు అవతరించేరు.

శంఖం నోటికి ఆనించి ఊదేడు. ఆమె చేతులు జోడించింది. మెల్లిగా లేచింది. ఒక్కఉదుటున యాజి ఆమె దగ్గరకు చేరి ఆమెను పొదివి పట్టుకున్నాడు. ఆ అర్ధనారీశ్వరుని గుండెమీద పార్వతమ్మ తల వాల్చింది. అలౌకికమైన స్థితిలో అరనిమిషంపాటు ఊగిసలాడిన యాజి తేరుకున్నాడు. పార్వతి చేతులు పాములా శివుని మెడను పట్టుకునే ఉండిపోయాయి.

అన్నేళ్ళ సహ ప్రయాణంలో ఆమె పొందిన ఆనందానికి సంకేతంగా ఆమె చేతులు అలా బిగుసుకునే ఉండిపోయాయి. *